జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, మే 08, 2024 పేజీలు - 08

## వేసవిలో రూమ్ టు రీడ్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 040-4520-9722 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ వినవచ్చు
- పిల్లలకు ఉల్లాస సమయం అందించేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ఏర్పాటు చేసిన ఆడియో కథల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

02

## మొన్న బండి తో బిజెపి కండువా.... నిన్న పాడి తో బీఆర్ఎస్ కండువా

- రోజు రోజుకు ఆసక్తికరంగా రాజకీయ పరిణామాలు
- జంపింగ్ రాజాలతో అయోమయంలో ప్రజలు
- లాభాపేక్షే ధ్యేయంగా రాజకీయాలు





జమ్మికుంట, మే7( ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గం లో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.జమ్మికుంట మండల మాజీ ఎంపిపి ఏబూషి రామస్వామి తన నివాసంలో 24గంటలలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. సోమవారం జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన బిజెపి యువ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని స్వయంగా మాజీ ఎంపిపి ఏబూషి రామస్వామి తన నివాసానికి ఆహ్వానించి ప్రధానమంత్రి మోడీ చేసే అభివృద్ధి కార్యక్రమాలు తనను ఎంతోగానో ప్రేరేపించాయని మిగతా 2లో..




### త్రిముఖ పోటీలో
# గులాబీ గుభాళించేనా?

- బీఆర్ఎస్ కు అగ్ని పరీక్షగా లోక్ సభ ఎన్నికలు
- గ్రామాల్లో కరువైన ఆదరణ
- ప్రచారంలో కనిపించని క్యాడర్
- జంప్ జిలానీలతో బిఆర్ఎస్‌కు కష్టకాలం

కరీంనగర్ బ్యూరో, మే 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు రసకందాయంగా మారిపోతున్నాయి. గత లోక్ సభ ఎన్నికను మినహాయిస్తే దాదాపు రెండు దశాబ్దాల పాటు అప్రతిహతంగా సాగిన బిఆర్ఎస్ ప్రస్థానానికి ఈ ఎన్నికలు అగ్ని పరీక్షగా పరిణమించాయి. పార్టీ నుంచి వీడుతున్న ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధుల కారణంగా ఈ ఎన్నికల్లో గెలుపు అంత సులువేమీ కాదన్నది రాజకీయ విశ్లేషకుల వాదన. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన కరీంనగర్ లోని కార్పొరేటర్లు, ముఖ్య నేతలు వారి అనుచరులు క్రమక్రమంగా కారు దిగి కాంగ్రెస్‌తో చేయి కలుపుతుండడం తలనొప్పి వ్యవహారంగా పరిణమిస్తోంది. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా అంతో ఇంతో అనుకూలంగా ఉన్న వారు సైతం ఇప్పడు పార్టీ ప్రచారాల్లో కనిపించకపోవడం, అత్యధిక శాతం నాయకులు కాంగ్రెస్ పంచన చేరుతుండడం బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ విజయావకాశాలపై ప్రభావం చూపే అంశాలుగా పరిణమించనున్నాయి. శాసనసభ ఎన్నికల సందర్భంగా చావు తప్పి కన్ను లొట్ట బోయిన విధంగా కరీంనగర్‌లో విజయం సాధించిన ఆ పార్టీకి, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మిగతా 2లో..



## జిల్లాలో ఉరుములు, మెరుపులతో వర్షం

### ఒక్కసారి చల్లబడ్డ వాతావరణం

రాజన్న సిరిసిల్ల, మే 7, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు మండలాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. బలమైన ఈదురుగాలులుమెరుపులు ఉరుములతో వాన పడింది. పలు చోట్ల అకాల వర్షా నికి పరిధాన్యం కల్లాలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం గాలులకు కాయలు రాలిపోయాయి. వేములవాడ గ్రామీణ మండలం బొల్లారం గ్రామంలో విధ్యుత్ స్తంభం విరిగిపడిందిభారీ ఈదురు గాలులతో పలు గ్రామాల్లో చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. సిరిసిల్ల పట్టణంవేములవాడ పట్టణం వేములవాడ అర్బన్ మండలంవేములవాడ గ్రామీణ మండలంకోనరావుపేటవీర్నపల్లితంగళ్లపల్లి, ఎల్లారెడ్డి పేట మిగతా 2లో..

# బెయిల్ కోసం వచ్చినట్లే ఉంది..

- మీ సహకారంతోనే అలుపెరగని పోరాటాలు చేసిన..
- నన్ను అరెస్ట్ చేసినప్పుడల్లా బెయిలిప్పించి ప్రోత్సహించింది మీరే..
- మీరు తయారు చేసిన పోరాటాల బిడను భారీ మెజారిటీతో గెలిపించండి..
- కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ నాయకులను కోరిన బండి సంజయ్..



ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో:కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు అందించిన సహకారంతోనే అలుపెరగని పోరాటాలు చేసి ఈ స్థాయికి ఎదిగానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి అరెస్టైనప్పుడల్లా తనకు బెయిలిప్పించి ప్రోత్సహించిన న్యాయవాదులందరికీ ఈ సందర్భంగా బండి సంజయ్ క్రుతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఉదయం కరీంనగర్ జిల్లా న్యాయస్థానం మిగతా 2లో..

## బెయిల్ కోసం వచ్చినట్లే ఉంది..

మొదటిపేజీ తరువాయి..

వద్ద బార్ అసోయేషన్ నాయకులను కలిశారు. ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోర్టు వద్దకు వస్తే.. తాను అరెస్టయి బెయిల్ కోసం వచ్చినట్లుగా ఉందంటూ సరదాగా వ్యాఖ్యానించారు. "మీరు తయారు చేసిన బిడ్డను. కరీంనగర్ లోని ప్రతి చౌరస్తాలో కొట్లాడిన వ్యక్తి. నేనే ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి అరెస్ట్ చేసినప్పుడల్లా బెయిల్ ఇప్పిస్తూ అండగా నిలిచిన మీ అందరికీ ధన్యవాదాలు. నేను ఎంపీగా 5 ఏళ్లలో రూ.12 వేల కోట్లు తెచ్చిన. అందులో రెండేళ్ల కాలం కరోనాతో వృధా అయ్యింది. అయినప్పటికీ రూ.5 వేల కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ పనులు చేపట్టిన. కరీంనగర్ ఆర్వోబీకి కేంద్రం నుండి పూర్తి స్థాయిలో నిధులు తీసుకొచ్చిన. తెలంగాణలోనే అత్యధికంగా సీఆర్ఐఎఫ్ నిధులను తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తున్న. శాతవాహన వర్శిటీకి 12 బి హోదా, ఎస్సారార్ కాలేజీ, ఉమెన్స్ కాలేజీకి అటానమస్ హోదా తీసుకొచ్చిన. రూ.20 కోట్లో సీఐటీడీ భవనాన్ని నిర్మిస్తున్నం. రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్నాయి"అని వివరించారు. గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య జరుగుతున్న పోరులో మీరంతా తనకు మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## జిల్లాలో ఉరుములు, మెరుపులతో వర్షం



మొదటిపేజీ తరువాయి

మండలాల్లో భారీ వర్షం కురిసిందికోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో దాది జలపతి అనే రైతుకు చెందిన గేదే మృతి చెందిందితంగళ్లపల్లి, వీర్నపల్లి మండలాల్లో వడగాండ్లు కురిశాయి. వేములవాడ గ్రామీణ మండలం మల్లారం రోడ్డులో తాటిచెట్లు ఆటంకం ఏర్పడిందిపలు చోట్ల వడగండ్లు కురిసాయిభారీ ఈదురు గాలులతో వర్షంలో అన్నదాత వరిధాన్యం కుప్పలు తడవకుండా పరదాలు కప్పేందుకు అష్ట కష్టాలు పడ్డారువేడిగా ఉన్న వాతావరణం కురిసిన వర్షంతో ఒక్కసారిగా చల్లబడింది.

## మొన్న బండి తో బిజెపి కండువా.... నిన్న పాడి తో బీఆర్ఎస్ కండువా

మొదటిపేజీ తరువాయి..

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా రాజీనామా చేయగా బండి సంజయ్ బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. మళ్లీ రాజకీయ పరిణామాలు ఎందుకు మరిపోయాయో తెలియదు కానీ 24 గంటలు గడవకముందే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీ మారారు.. గతంలో కూడా హుజురాబాద్ నియోజకవర్గంలో ఓ మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న 24 గంటల్లోపే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో పార్టీ మారి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.. ఇలాంటి జంపింగ్ రాజా లతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. పక్కనున్నవారు ఎప్పుడు ఏ పార్టీలో జాయిన్ అవుతున్నారో మళ్ళీ వారు ఎప్పుడు ఏ పార్టీకి మారుతున్నారో తెలియని అయోమయ పరిస్థితిలలో ప్రజలు ఉన్నారు.. పార్టీలు మారేవారు లాభాపేక్ష కోసం మారుతున్నారా లేదా ప్రజలకు న్యాయం చేయడం కోసం మారుతున్నారనేటువంటి విషయాలు అర్థం కాక కార్యకర్తలు ప్రజలు తలలు బాదుకుంటున్నారు..





# త్రిముఖ పోటీలో గులాబీ గుభాళించేనా?

మొదటిపేజీ తరువాయి..

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడం అగ్నిపరీక్షగా మారిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు పార్టీని వీడిన వారే కాకుండా మరింత మంది కూడా బిఆర్ ఎస్‌కు దూరమయ్యేందుకు అడుగులు వేస్తుండడం పార్టీ కార్యకర్తలను ప్రభావితం చేసే అంశాలుగా పరిణమిస్తున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్, ఇప్పుడు అధికారం కోల్పోవడం, ఇదే సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బిఆర్ ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధ ులతో పాటు వారి అనుచరగణం హస్తం గూటికి చేరుకుంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చెంతకు మరి కొంత మంది చేరిపోయారు. ఈ నేపథ్యంలో బిఆర్ ఎస్‌కు పెట్టని కోటగా నిలిచిన కరీంనగర్‌లో ఇప్పటి పరిస్థితులు అందుకు భిన్నంగా తయారయ్యాయి. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో గతంలో కంటే శాసనసభ్యుల సంఖ్య తగ్గిపోవడం, ఆయా పార్టీని నడిపించే వారు సరైన దిశగా ముందుకు సాగపోతుండడం పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపించే అంశంగా మారనుంది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఇంత కాలం ప్రధాన పోటీ బిఆర్ ఎస్, బిజెపిల మధ్యే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న వలసల నేపథ్యంలో పార్టీ పరిస్థితి ఏంటన్నది గులాబీ నేతల్లో గుబులు రేపుతోంది. ఓ వైపు కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతుండడం, మరో వైపు బిజెపి ప్రచార పర్వంలో దూసుకుపోతుండడంతో తమ పార్టీ ఏ స్థానంలో ఉండబోతుందన్న అయోమయం పార్టీ కార్యకర్తల్లో నెలకొంది. పార్టీ నుంచి కొనసాగుతోన్న వలసలు, కార్యకర్తల్లో నెలకొన్న అయోమయ పరిస్థితులను అధిగమించి, వినోద్‌కుమార్ ఏ విధంగా ముందుకు సాగుతారా..? అన్న చర్చ సాగుతోంది. ఇలాంటి పరిస్థితుల మధ్య బిజెపి, కాంగ్రెస్‌లను నిలువరిస్తూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఏ మేరకు విజయవంతమవుతుందో వేచి చూడాల్సిందే.

## వేసవిలో రూమ్ టు రీడ్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -07:వేసవి కాలంలో పిల్లలు ఉల్లాసంగా గడిపేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి రోజు ఒక కొత్త కథ ఆడియో రూపంలో అందిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలోని తన చాంబర్ లో రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో పిల్లలకు లెర్నింగ్ గ్యాప్ రాకుండా ఉండటం కోసం రూమ్ టు రీడ్ సంస్థ ఐ.వి.ఆర్.ఎస్. ను వినియోగించుకొని ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి, ఇందులో పిల్లలకు ప్రతిరోజు ఉల్లాసవంతమైన కొత్త, కొత్త కథలు ఆడియో రూపంలో ఏర్పాటు చేయడం సంతోషకర మని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లలు వేసవి సెలవులలో పాఠశాలకు దూరం కాకుండా, చదువుకు దూరం కాకుండా ఇది ఎంతో దోహదపడుతుందని, మంచి నీతి కథలు, చిన్న పిల్లల కథలు ప్రతి రోజు వినడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి సైతం చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. రూమ్ 2 రీడ్ ద్వారా పిల్లలు కొత్త, కొత్త కథలను వినాలని అనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-4520-9722 కు ఫోన్ చేయాలని, ప్రతి రోజూ ఒక కొత్త కథ పిల్లలకు టోల్ ఫ్రీ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర హెడ్ నరసింహాచారి,పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధులు తేజస్వి, మధు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగారం ఉర్సు ఉత్సవాలకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షబ్బీర్ అలీ కి ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట, మే 7, ప్రజా జ్యోతి: ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో గల దుర్వేషావలి దర్గా ఉత్సవాలకు రావాలని మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షబ్బీర్ అలీని నిర్వాహకులు షేక్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లిం కమిటీ సోదరులు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు షేక్ అజీజ్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉరుసు ఉత్సవాలలో భాగంగా కవ్వాలి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని అన్నారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి చాలామంది భక్తులు ప్రతి సంవత్సరం తమ మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు రెండు రోజులపాటు హాజరవుతారన్నారు. భక్తులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. 15వ తేదీన రాత్రి 8 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. షబ్బీర్ అలిని ఆహ్వానించిన వారిలో ఎల్లారెడ్డిపేట మండలం ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షాదుల్లా, కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహెబ్, మసీద్ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ లాల్ మహమ్మద్, మహమ్మద్ ఫజల్ పాల్గొన్నారు.

## రైతులకు రైతుబంధు నిధులను వేయడాన్ని బీజేపీ ఓర్చుకోవడం లేదు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, మే 7, (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతుబంధు నిధులను తమ ఖాతాలో వేయడాన్ని బిజెపి వారు ఓర్చుకోవడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా రైతు భరోసా ను రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన సమయానికి రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేసిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సమయం కంటే ముందుగానే ఒకేసారి రైతు ఖాతాలో డబ్బులు జమ చేసారన్నారు. ఈసీ అస్త్రంగా చేసుకొని బీజేపీ రైతుల ఖాతాలో పడ్డ నిధులను ఆపేలా కుట్రలు చేసిందన్నారు.రైతుల నోటికాడి బుక్కను లాక్కుందన్నారు.బీజేపీకి మొదటి నుంచి అన్నదాతలు అంటే అక్కసు, ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నల్ల చట్టాలు రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేసిందన్నారు. నల్ల చటాలను వ్యతిరేకించి పోరాటం చేసిన వందలాది రైతులను బీజేపీ పొట్టన పెట్టుకుందన్నారు.ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత గడ్డు పరిస్థితిలో కూడా నిధులు లేకున్నా అన్నదాతలను ఆదుకోవడం కోసం బ్యాంకులలో రైతు భరోసా నిధులు జమ చేసామన్నారు. ఇప్పుడు బీజేపీ తన గుప్పిట్లో ఉన్న ఈసీని అడ్డం పెట్టుకొని బ్యాంక్ ఖాతాలో పడ్డ సొమ్ములను కూడా నిలిపి వేసిందన్నారు. ఇంత దారుణం ఎక్కడ ఉండదన్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను అన్నదాతలు చూస్తున్నారన్నారు. 2018 ఎన్నికల సమయంలో ఎన్నికల రోజునే కేసీఆర్ రైతు బంధు డబ్బులు వేశారని, అప్పుడు నోరుమెదపని బీజేపీ, ఆపని ఈసీ ఇప్పుడు ఎందుకు ఆపిందన్నారు. రైతు భరోసా కొత్త పథకం కాదని, గత కొన్ని రోజులుగా క్రమంగా డబ్బులు వేస్తున్నామన్నారు. పెండింగ్ ఉన్న డబ్బులు ఇపుడు వేశాం అని, గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ముందుగానే నిధులు జమ చెయ్యమని అడిగిందిన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కృషి చేసాము అన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతు వ్యతిరేక బీజేపీకి తగిన గుణపాఠం చెపుతారని, రైతు భరోసా నిధులు ఆపిన తోడు దొంగలు బీజేపీ,బిఆర్ఎస్ లను రైతులు రాష్ట్రం నుంచి తరిమి కొడతారని తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి !

**నేను పక్కా లోకల్**

కరీంనగర్ మే 6 ప్రజా జ్యోతి: భారత రాష్ట్ర సమితి, బి జె పి లకు అవకాశం ఇచ్చిన కరీంనగర్ జిల్లా ప్రజలు ఈసారి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, నేను లోకల్ కాదని కొందరు నేతలు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని తాను జిల్లా గడ్డ పై పుట్టి పెరిగి నానని కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు . మంగళవారం ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదుల బార్ రూంకు వచ్చిన ఆయన మాట్లాడుతు కరీంనగర్ కు ఎలాంటి ఇండస్ట్రీ గాని, కొత్తగా నవోదయ స్కూల్స్ రాలేదని, వాటికోసం కృషి మాజీ, ప్రస్తుత



పార్లమెంట్ మెంబర్ చెయ్యలేదని తన తండ్రి వెలిచాల జగపతి రావు రెండు సార్లు యంయల్ఎ గా ఉన్నారని , జిల్లాను ఏంతో అభివృద్ధి చేశారని, ఈ పార్లమెంట్ ఎన్నికలలో తనకు అవకాశం ఇస్తే కరీంనగర్ అభివృద్ధికై కృషి చేస్తానని న్యాయవాదులు తనకు అండగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు ఆర్ దేవేందర్ రెడ్డి, లీగల్ సెల్ పార్లమెంటు అబ్జర్వర్ కల్లిపెల్లి లక్ష్మయ్య , రాజేందర్ రావు నీ ఆహ్వానించగా, సీనియర్ కాంగ్రెసు నేతలు మాజీ ఎమ్మెల్యే అరేపెల్లి మోహన్, పెంచాల లక్ష్మణ్ రావు , ఉప్పుల అంజని ప్రసాద్, రాచకొండ ప్రభాకర్ తోపాటు పలువురు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాజేందర్ రావు ను భారీ మెజారిటీ తో పార్లమెంట్ కు పంపాలని పిలుపు ఇచ్చారు. మొదట ఇటీవలే కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ ఛైర్మన్ గా పొన్నం అశోక్ నియమకం అయిన తర్వాత కరీంనగర్ బార్ అసోసియేషన్ కు వచ్చినా సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## 14 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం 14వ వార్డులో బిజెపి పార్టీ కౌన్సిలర్ మర్రి పోచయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలన్నారు. నిజామాబాద్ బరిలో ఉన్న ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బిజెపి పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్



మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి) : అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల అభివృద్దే ధ్యేయంగా పనిచేసే నాయకుడు నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్ అన్నారు. జువ్వాడి నరసింగరావు, జువ్వాడి కృష్ణా రావుల ఆదేశాలతో 204 బూతులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలో తిరుగుతూ టీ జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీని తీసుకురావాలని ఆయన వార్డు ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తను తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేని నాలుగు లక్షల రూపాయల సీజ్




మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం ఎస్ ఐ చిరంజీవి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఎలాంటి ఆధారాలు లేని ఓ వాహనంలో నాలుగు లక్షల రూపాయలను తరలిస్తుండగా సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పజెప్పినట్లు ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డబ్బులు తీసుకు వెళ్ళేటప్పుడు సరైన పత్రాలు, ఆధారాలు ఉంటేనే వదిలిపెట్టడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మెట్ పల్లి పట్టణంలోని 14, 22, ఒకటో వార్డులో దోమకొండ రమేష్, ఎల్ల నరేష్, మంజుల, లక్ష్మి, జ్యోతి, భువన వాలుగోటు రాజేశ్వరి ఆధ్వర్యంలో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### - శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని దుద్దిళ్ల కుటుంబం నిత్యం ప్రజల పక్షాన ఉండి పనిచేస్తుందని శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మంథని మండలం పుట్టపాక, చల్లపల్లి, నగరంపల్లి, మహాభూబ్ పల్లి, సిద్ధపల్లి గ్రామాల్లో పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఉపాధి హామీ పని స్థలాలు, గ్రామాల్లో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలకు రోజు కూలీని రూ.400కు పెంచుతామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా



సోనియాగాంధీ 5 న్యాయమైన గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు మద్దతు ధర పెంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి పేద మహిళకు ఏటా లక్ష రూపాయలు, రాజీవ్ ఆరోగ్య భీమా రూ.10లక్షలు, యువతకు 30లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా సేవ చేయాలని తపనతో ప్రజల ముందుకు వచ్చిన ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే ఈ ప్రాంతానికి అనేక సేవలు అందిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి వంశీకృష్ణను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, ఐఎన్టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి పేరవేన లింగయ్య, మంథని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ– సురేష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఊదరి శంకర్, మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, రాం రాజశేఖర్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల కిరణ్, మంథని శ్రీనివాస్, జనగామ సదువలి, బుద్ధార్థి బుచ్చయ్య, కన్నూరి రవి, సుదర్శన్, సవాయి గణేష్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, నరిగె సురేష్, శ్రీను, రేపాక శ్రీకాంత్, సతీష్, రమేష్, భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల వినూత్న ప్రచారం

### వాడవాడల తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించిన కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి) :నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో 21, 22వ వార్డులలో వాడవాడలో తిరుగుతూ టీ. జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయా వార్డుల ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే మహా గొప్ప వ్యక్తి అని అటువంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారి మనో గతాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి, ఆశయం తెలిసిన వ్యక్తి కాబట్టి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి లక్ష్మణ్, వడ్నాల లక్ష్మణ్, పుల్లూరు వెంకటేష్, బండి నాగరాజు లతోపాటు మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్

హుజురాబాద్ / ప్రజా జ్యోతి :గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కూలీ ధరలు పెంచేలా చర్యలు తీసుకుంటారని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్, కందుగుల గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, పది సంవత్సరాల బిజెపి పాలనలో ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోలేదన్నారు. రామరాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందుతాయని ప్రణవ్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, నాయకులు సమ్మెట సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంటే నే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

ప్రజాజ్యోతి శంకరపట్నం:ఓటర్ స్లిప్పులతో కొత్తగట్లు లో ప్రచారంమండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగట్టు ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంచుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు బిజెపి తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని ఈనెల మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ని గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ఓటర్లకు ఓటర్ స్లిప్పులతో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## మాదిగల ఓట్లు అడిగే అర్హత కాంగెసుకు లేదు

**వివేక్ కుటుంబ పాలనకు ఆఖరి రోజులు..**

**మాదిగల మద్దతు బిజిపి అభ్యర్థి గోమాసేకే..**

**దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె..**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే07 : ఒకే కుటుంబానికి మూడు పదవులు ఇచ్చి, మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సదానందం మాట్లాడుతూ, రాష్ట్రంలోని 17 ఎంపి స్థానాల్లో బిజెపి మూడు, బిఆర్ఎస్ రెండు ఇవ్వగా కాంగ్రెస్ ఒక్కరికి కూడా టికెట్ కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మాదిగ బిడ్డలను అవమానించడమేనని పేర్కొన్నారు. కొంతమంది దళిత నాయకులు కాంగ్రెస్ పార్టీతో లాలూచి పడి మాదిగజాతికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ స్థాయిలో మందక్రిష్ణ మాదిగ బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారని, వారి బాటలోనే మాదిగ సోదరులు నడవాల్సిన అవసరం ఉందని సదానందం పిలుపునిచ్చారు. రాబోయే రెండు రోజుల్లో రెండువేల మంది మాదిగ ప్రతినిధులతో సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన ఆయన 30యేళ్ళుగా పెద్దపల్లిని ఏలుతున్న వివేక్ వెంకటస్వామి వారసత్వ రాజకీయాలకు ఇవే ఆఖరి రోజులని దుయ్యబట్టారు. బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాసుకు మాదిగలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, భారీ మెజారిటీతో శ్రీనివాసును గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, కుక్క వంశీ, మల్యాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తున్న దుర్గం శేఖర్



మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి) :మెట్ పల్లి పట్టణంలో మంగళవారం 17వ వార్డు ఇన్చార్జికాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం శేఖర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ తాటిపర్తి జీవన్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వినూత్న ప్రచారంలో భాగంగా ఓటర్లను ఆకర్షించుకోవడానికిచెప్పులకు పాలిష్ చేస్తూ ఓటర్లనుఆకర్షించుకున్నారు.ఈ కార్యక్రమంలో చింత కింది శ్రీధర్, చంద్రశేఖర్, బైరి రాంప్రసాద్, తదితర కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతాం

### గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సుల్తానాబాద్ మే 7( ప్రజా జ్యోతి) బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో బిజెపి ఉందన్నారు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసల రోడ్డు కార్నర్ మీటింగ్ బహిరంగ సభను సోమవారం సాయంత్రం పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజ యరమణారావు ఆధ్వర్యంలో నిర్వ హించిన సభలో తెలిపారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా హజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగు లకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాల్లో 20కోట్ల ఉద్యోగాలు ఇవ్వవలిసి ఉండగా, కేవలం ఆరు లక్షల ఉద్యోగాలు మా త్రమే ఇచ్చినట్లు పార్లమెం ట్లో మోదీ అంగీకరించారని శ్రీధర్ బాబు అన్నారు. . రిజర్వేషన్లను తొలగించే ఆలోచనలు బిజెపికి ఉందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. పెద్దపల్లిలో నిరుద్యోగులైన 200 మందికి శిక్షణ ఇచ్చి వివిధ ప్రయి వేట్ సంస్థల్లో ఉద్యోగాలు ఇచ్చేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పథకాలలో ఐదు పథకాలను అమలు చేశామన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేస్తున్నారని మంత్రి అన్నారు. రైతులకు రైతు బంధు ఆపేది లేదని, అవ సరమైతే అదనంగా ఇస్తామని అన్నారు. రైతులకు రుణమాఫీ ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లిజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్స్ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంక టస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, సుల్తానా బాద్ జెడ్పిటిసి మీనుపాల స్వరూప ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ప ర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నేతలు అంతటి అన్నయ్యగౌడ్ చిలక సతీష్ అబ్బాయి గౌడు ధన నాయక్ దామోదర్ రావు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పలువురు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల, రేగడిమద్దికుంట, రామునిపల్లి గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని గత పాలకులు అభివృద్ధిని మరిచి తమ సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మంత్రుల తో పాటు ఎమ్మెల్యేల మందిరం కృషి చేస్తున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రాన్ని అద్దం తునకల మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

### పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –07:ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన ఈవీఎం యంత్రాలలో కొన్ని యంత్రాలు మరమ్మత్తులకు గురి కావడంతో రిజర్వ్ యంత్రాలను తీసుకొని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉండాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు నుంచి కొంతమేర మరమ్మత్తుకు గురైన యంత్రాలు భర్తీ చేయడంతో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రస్తుతం 121 శాతం మాత్రమే ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లో ఉన్న గ్యాప్ భర్తీ చేసేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని, 10 బ్యాలెట్ యూనిట్లు 12 కంట్రోల్ యూనిట్లు, 5 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా ధర్మపురి రిజర్వ్ పూల్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, కలెక్టరేట్ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### స్వతంత్ర అభ్యర్థి జనగామ నరేష్




మంథని, మే (ప్రజా జ్యోతి) : ఒక్క అవకాశం ఇస్తే పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థి జనగామ నరేష్ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు రిజర్వేషన్లను పొందుపరచడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వ్ అయిన పెద్ద పల్లి పార్లమెంటరీ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో మూడు ఎస్సీ రిజర్వు కాగా మూడింటిలో రెండు కాకా కుటుంబాని చెందిన వారే ఉన్నారని, పెద్దపెల్లి పార్లమెంట్ సీటు కూడా కాక వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకి కేటాయించ డంపై ఆయన మండిపడ్డారు. కాక కుటుంబం 50 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ను, పెద్దపల్లి పార్లమెంటరీ సీటును రాజకీయంగా అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఓటర్లు ఈ విషయాన్ని గుర్తించి రాబోయే ఎంపీ ఎన్నికల్లో వెంకట స్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ఈ ప్రాంతం నుండి ఎదిగి ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు గాని యువకులకు గాని ఎలాంటి ఉపాధి అవకాశాలు చూపెట్టలేదని రాజకీయంగా ఇక్కడ ఉండి వేరే ప్రాంతాలలో ఫ్యాక్టరీలను నెలకొల్పి ఇక్కడ యువతకు మొండిచేయి చూపించారని విమర్శించారు. బెంచ్ గుర్తుకు ఓటు వేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో తనను గెలిపించాలని నరేష్ కోరారు. ఈ సమావేశంలో మ్యాక అంజయ్య, సంకెనపల్లి దేవదాస్, బోయిని కనకయ్య, ఈశ్వర్లు పాల్గొన్నారు.

# బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేయండి పుస్తకావిశ్కరణ



మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్ లెట్ ను మంగళవారం మంథనిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి యాకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య, న్యాయవాది కే రఘోతం రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కులం, ప్రాంతం, మతం, పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల మధ్యన అనైక్యతను సృష్టిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికులకు, వ్యవసాయ కూలీలకు, విద్యార్థులకు యువకులకు, ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకోలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను, నిరుద్యోగ యువతను మోసం చేసిందని అన్నారు. దేశానికి రక్షణ కేవలం మోడీ అని వ్యక్తిగత ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి రూ. 15 వేలు బ్యాంకు ఖాతాలో వేస్తా అని ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. జీఎస్టీ పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రజలందరూ ఓటు హక్కుతో మతోన్మాద పార్టీ అయినా బిజెపికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఈ నెల 8న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ లో సిపిఎం పార్టీ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ,సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్ ఆశయలు హాజరుకానున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, బావు రవి, విరుగురాల ప్రసాద్, కిష్టయ్యలు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యం

ఇల్లంతకుంట మే 7 (ప్రజా జ్యోతి) పేదల సంక్షేమం టిఆర్ఎస్ తోనే సాధ్యమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు .మండలంలోని అనంతారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా మంగళవారం టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రచారం లో పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన పల్లి వినోద్ కుమార్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల ఫోరమ్ మండల మాజీ ఉపాధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్ బొల్లం వెంకటేశం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వొల్లాల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్యాల రాజ శేఖర్, వొల్లాల నర్సయ్య, అక్కేమ్ కొమురయ్య, వికృతి రవీందర్, గరిగే సత్యనారాయణ, మచ్చ ప్రభాకర్,నాయికి భాస్కర్, ఎలుక రాజయ్య, చింతలతాడేం ఎల్లయ్య,బట్టి క్రాంతి, గరిగే లక్ష్మణ్,ఉమ్మడి నర్సయ్య, రాము తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కొరకు పాటుపడే పార్టీ : మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 7: ప్రజా సంక్షేమం కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ నేనని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ పెద్ద రాతి పల్లి చిన్నరాజుపల్లి గ్రామాల్లో గల ఉపాధి హామీ కూలీలతో ఎంపీ గడ్డం వంశి కి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రచారాన్ని మంగళవారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గీసా రాజయ్య దాసరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కాల్వ శ్రీరాంపూర్ మండలం లో రాళ్లవాన.. కోట్లల్లో వరి పంట నష్టం

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 7: కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మంగళవారం రోజున తీవ్ర గాలి రాళ్లవానకు వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు కోసిన వారి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్ద కుప్పలు పోయావా అవి తడిసి ముద్ద అయ్యాయి కొయ్యని వారి పంటలు నేలమట్టమయ్యాయి పెట్టుబడులు పెట్టి పంట చేతికందే దశలో తీవ్ర గాలి రాళ్ల వానతో తీవ్రంగా నష్ట పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం పంట నష్టపరిహారం సర్వే జరిపించి నష్టపరి హారం అందించాలని రైతుల కోరుతున్నారు





## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలి

**ఏసీపీ జి.కృష్ణ**
**ఓటు వేసిన పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 7: రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్ఐ లు లక్ష్మణ్, మల్లేష్, ఓంకార్ యాదవ్, శ్రీధర్, సత్యనారాయణ లు వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## తిరుపతిలో మొక్కు చెల్లించుకును శ్రీధర్ బాబు అభిమాని



మంథని, మే (ప్రజా జ్యోతి) : శాసన సభ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే గా దుద్దిళ్ల శ్రీధర్ బాబు భారీ మెజార్టీతో విజయం సాధించాలని మొక్కుకున్న అభిమాని సోమవారం తిరుపతిలో తల నీలాలు ఇచ్చి మొక్కు చెల్లించుకున్నాడు. 2023 శాసన సభ ఎన్నికల్లో దుద్దిళ్ల శ్రీధర్ బాబు భారీ మెజార్టీతో గెలవడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇస్తానని మొక్కుకున్నట్టు అభిమాని నాగరాజు తెలిపారు.

## వొడితల ప్రణవ్ సమక్షంలో చేరికలు



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ కలిసి వెలిచాల రాజేందర్ రావు గెలిపించాలని ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీకి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొడుగు సమ్మయ్య ఆధ్వర్యంలో గొడుగు రాజశేఖర్, గొడుగు మొగిలి, బండారి మొగిలి, బండి కుమార్, రిటైర్డ్ టీచర్ మొలుగూరి కొమురయ్య లు కాంగ్రెస్ పార్టీలో వీరికి ప్రణవ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ పాత సత్యం, మాజీ వార్డ్ సభ్యులు పాత సమ్మయ్య, పాత భాస్కర్, పాత రాజశేఖర్ విజయ గిరి విజయ్, మేడి మహేందర్ ఎండి సలీం, ఎం లింగారావు కాంగ్రెస్లో చేరగా వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ తోటే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నేరెళ్ల మహేందర్ గౌడ్, పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్, పుల్ల రాదా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్రావును గెలిపించాలి

**అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆది శ్రీనివాస్ కు తనకు కిరీటం తొడిగి రైతు నాగలి బహుకరించి సన్మానించారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలుపరుస్తూ ప్రజలకు మరింత చేరువైందన్నారు బిఆర్ఎస్ బిజెపి తప్పుడు మాటలు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు ప్రజలు తెలివైన వారిని ఇక నమ్మే పరిస్థితిలో లేరన్నారు బిజెపి నేతలు రాముని పేరు చెప్పి ఓట్లు అడగడం సిగ్గుచేటని దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి అన్నారు శ్రీరాముని అక్షింతలు అంటూ ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలను బిజెపి పక్కదో పట్టించారన్నారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికలు ముగిశాక అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందేలా కృషి చేస్తామన్నారు కులం మతం పేరుతో బిజెపి ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందని ప్రజలు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తొట్ల అంజయ్య మాజీ సర్పంచ్ బైర మల్లేశం ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ మహేష్ వేముల కృష్ణ జక్కుల రాజారాం కుంట రెడ్డి రెబ్బాస్ శంకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు పెట్టిన కేసీఆర్**
**కారు గుర్తుకే ఓటు వేయండి..**
**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం మే ,07 (ప్రజా జ్యోతి): మండలంలోని మైదబండ గ్రామంలో మంగళవారం రోజు పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్కు మద్దతుగా పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ మరియు మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేశారని, మహలక్ష్మి పేరున నెలకు రూ.2500ఇస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికైనా అందించారా అని ఆయన ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ రవీందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు కోతి పెద్ది కిషన్ రెడ్డి మాజీ పిఎస్సీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, అత్తె చంద్రమౌళి మహిళా అధ్యక్షురాలు పప్పు చంద్రమౌళి స్వరూప, గ్రామ ప్రజలు మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే 8 లోగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్**
**సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య**
**పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్న**
**పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే -07: పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ క్రింద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు మే -8 లోగా వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య తెలిపారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద మంగళవారం పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి గంగయ్య మాట్లాడుతూ, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లోనీ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్దపల్లి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 8 లోపు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## తల్లడిల్లిన భరతమాత సామాజిక గీతం ఆవిష్కరించిన వొడితల ప్రణవ్



జమ్మికుంట, మే7( ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సింగపూర్ లోని తన నివాసంలో సోమవారం రాత్రి తల్లడిల్లిన భరతమాత సామాజిక గీతం సంఘమిత్ర యూట్యూబ్ ఛానల్ లో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ తల్లడిల్లిన భరతమాత సామాజిక గీతాన్ని ఇల్లందకుంట మండలం సీతంపేటకి చెందిన రచయిత మైన ఎల్లయ్య భారతదేశంలో ప్రస్తుత తరుణంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాన్ని, మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగలకు మధ్య జరిగిన పోరాటంలో స్త్రీల పై జరిగిన అమానుషా సంఘటనలను కండ్లకు కట్టినట్టుగా పాట రచన ఉందని మైన ఎల్లయ్య ని అభినందించారు.. సింగర్ సౌజన్య పాటని తన స్వరం తో లీనమై అద్భుతంగా పాడిందని,మ్యూజిక్ డైరెక్టర్ కిట్టు కూడా పాటకు తగ్గట్టుగా మ్యూజిక్ అందించారని,ఈ సాంగ్ చిత్రీకరణ కు ప్రొడ్యూసర్ గా వ్యవహరించిన జీడీ సదానందం ని,సంఘమిత్ర టీవీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఈ పాటను తెలుగు ప్రేక్షకులకు అందించిన ఛానల్ సిఈఓ కొండ విజయ్ ని అభినందిస్తూ భవిష్యత్ లో మరిన్ని సమాజాన్ని మేలుకొల్పే మరిన్ని పాటలు రచించి అందించాలని రచయిత మైన ఎల్లయ్య ని టీం సభ్యులను అభినందించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్, రచయిత మైన ఎల్లయ్య, ప్రొడ్యూసర్ జీడీ సదానందం, కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్ ఇతర టీం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## అప్పుల బాధ తట్టుకోలేక రైతు ఆత్మహత్య



జ మ్మికుంట , మే7 ( ప్రజా జ్యోతి): యాసంగి సీజన్ లో వ్యవసాయం చేయుటకు తీసుకువచ్చిన అప్పులు తీర్చలేక గడ్డి మందు తాగి వల్పూర్ లో పోతరాజు పోచాలు ఆత్మహత్య చేసుకున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు..ఎస్సై తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలంలోని వల్పూర్ గ్రామానికి చెందిన పోతరాజు పోచాలు, 45 సంవత్సరాలు తనకున్న వ్యవసాయ భూమిలో ఈ యాసంగి సీజన్ లో మొక్కజొన్న,వరిపంట సాగు చేయగా పంటలకు సరిపడా నీళ్లు లేక పంట ఎండి పోయిందని దీనితో పంట దిగుబడి సరిగా రాక బంధువుల దగ్గర వ్యవసాయ పెట్టుబడులకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చలో అర్థం కాక జీవితం పై విరక్తి చెంది మనస్తాపం తో మే1న రాత్రి 7 గంటలకు గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 10:23 గంటలకు మృతి చెందాడని మృతుని భార్య పోతరాజు సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..



## తారకరాంనగర్ ప్రచారంలో జోరందుకున్న కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

జగిత్యాల రూరల్, మే 7 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం తారకరాంనగర్ 47, 48 వార్డుల ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు జోరందుకున్నారు. స్థానిక నాయకులు గడప గడపకు తిరుగుతూ ప్రచారం ముమ్మరం చేస్తూ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా టి. జీవన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జీవన్ రెడ్డి ఎంపీగా గెలిస్తే అందరి సమస్యలు తీరుతాయని అక్కడి ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ శ్రీను, కొండ వేణుగోపాల్, 47,48 వార్డ్ ఇన్చార్జి జిల్లా రవీందర్, బాబాగౌడ్, సారయ్య, బొంతల శీను, షేక్ దస్తగిరి, సిరాజ్, శ్రీనివాస్, ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తారకరామ్ నగర్ లో గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



జగిత్యాల రూరల్, మే 7, (ప్రజాజ్యోతి): తారక రామ్ నగర్ 47, 48 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జీవన్ రెడ్డి ఎంపీగా గెలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ సీను, కొండ వేణుగోపాల్, జిల్లా రవీందర్, బాబా గౌడ్, సారయ్య, బొంతల శీను, షేక్ దస్తగిరి, సిరాజ్, శ్రీనివాస్, ఇమ్రాన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లి లో జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం



జమ్మికుంట, మే7(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు...గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులకు వెళ్లగా కూలీల వద్దకు వెళ్లి రామారావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు...బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టి దేశాన్ని కాపాడుకుందాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ల పాలనలో దేశాన్ని అభివృద్ధి చేస్తే 10 ఏళ్లలో బిజెపి దేశాన్ని నాశనం చేసిందని తీవ్రంగా మండిపడ్డారు..మే 13న జరిగే ఎలక్షన్ లో వెలిచాల రాజేందర్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్, లక్ష్మయ్య, రాకేష్, రాజు, కళ్యాణ్, నాగరాజు, నాగయ్య, శ్రీనివాస్, జానీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిఘా నిద్రపోతుంది

**పనిచేయని సీసీ కెమెరాలు**
**పట్టించుకోని అధికారులు.**
**మరమ్మత్తులకు నోచుకోక**
**అలంకారప్రాయంగా మారిన సీసీ కెమెరాలు.**

ఇల్లంతకుంట మే 7 (ప్రజా జ్యోతి) నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎంతో కీలకం అలాంటిది మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాను పని చేయడం లేదు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పోలీస్ సమీక్షలో ,కళాజాత ప్రదర్శనలో పోలీస్ అధికారులు చెబుతున్న మాట . పోలీసులు వాటిని పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. దీనితో మండల కేంద్రంలో, గ్రామాలలో నిఘా కొరవాడిందని ప్రజలంటున్నారు.

**శాంతి భద్రతల పరిరక్షణ కు.**

మండలంలో నిఘా పటిష్టంగా ఉండాలని భావించిన పోలీసులు గత కొన్ని సంవత్సరాల క్రితం వివిధ గ్రామాల్లో గ్రామస్తుల, దాతల సహకారంతో ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు అలాగే కొన్ని గ్రామాలలో, దుకాణాల సముదాయాల వద్ద, ఇంటింటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించడంతో మండల కేంద్రంలో ఇళ్ల వద్ద కూడా స్థానికులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు శాంతిభద్రత పరిరక్షణకు కేసుల సత్వర పరిష్కారా మార్గాలను చూపించడానికి, అనుమానిత వ్యక్తుల గుర్తింపు సహా పలు ఘటనల్లో నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి.



**12 కెమెరాల్లో పనిచేసేవి ఒక్కటి లేవు.**

మండల కేంద్రంలో ప్రధాన కూడలతోపాటు, పాలు వాడల్లో సుమారు 12 కెమెరాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం వాటిల్లో ఒక కెమెరా కూడా పనిచేయడం లేదు. సీసీ కెమెరాలను పట్టించుకున్న అధికారులు , నాయకులు , పోలీసులు లేరు . మండలంలో గతంలో చోరీలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. సీసీ కెమెరాలు పనిచేస్తూ ఉంటే ఆయా ఘటంలో నిందితులను గుర్తించే అవకాశం ఉండేది ఇప్పటికైనా పోలీసులు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.



**పట్టించుకునే వారెవరు.**

మండల పోలీస్ స్టేషన్ పరిధిలో 33 గ్రామాలు ఉన్నాయి వాటిల్లో దాదాపు 100కు పైగా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. చాలా గ్రామాల్లో సీసీ కెమెరాలు ప్రస్తుతం పనిచేయడం లేదు.గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కెమెరాలు నాణ్యమైనది కాకపోవడం, తరుచూ మరమ్మతులకు గురికావడం తో పాటు విద్యుత్ హెచ్చుతగ్గులతో కూడా కాలిపోతూ కెమెరాలు పనిచేయకుండా పోతున్నాయి. వాటిని మరమ్మతులు చేసేందుకు కూడా ఎవరూ లు ముందుకు రావడం లేదు. నెలలు గడుస్తున్నా సీసీ కెమెరాలు మరమ్మతులకు నోచుకోవడం లేదు సరికదా వాటిని అసలు పట్టించుకునే వారే లేకుండా పోయారు.

**నిందితుల గుర్తింపులో జాప్యం.**

నిఘ కెమెరాలు నిద్రపోవుతుండడంతో నిందితుల గుర్తింపులో జాప్యం జరుగుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. సోమవారం రోజున బాలుడి కిడ్నాప్ సంఘటనకు సంబంధించి ఆ నేరానికి పాల్పడినవారిని గుర్తించేందుకు కనీస ఆధారమైన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నిందితులను గుర్తించడంలో పోలీసులకు సవాల్ గా మారింది. పనిచేయని సీసీ క కెమెరాలు తతంగాన్ని అవకాశంగా చేసుకొని నేరస్తులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బీజేపీని మారుద్దం

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మద్దతుగా విద్యార్థీ, ప్రజా సంఘాల ప్రచారం**



వేములవాడ, మే 7, (ప్రజాజ్యోతి):రుంధ్రంగి మండలములోని వివిధ గ్రామాలలో జిల్లాలోని విద్యార్థీ , ప్రజా సంఘాల నాయకులు బుధవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మద్దతుగా లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వచించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బాణోత్ నరేష్ నాయక్, బహుజన సేన జిల్లా అద్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడతూ రాజ్యాంగన్ని మారుస్తాం అంటున్న బీజేపీనీ మార్చే అవకాశం ఈ నెల 13 వచ్చింది అని అన్నారు. ఎందుకంటే గత పది సంవత్సరాల ముందు అధికారం కోసం వేల అమిలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశానికి చేసింది ఏమి లేదని తెలిపారు. ఇచ్చిన ఒక్క అమీ నెరవేర్చ కుండా ఏటా 2కోట్ల ఇస్తా అని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరోధ్యగులని మోసం చేసింది అని అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్త అని రైతు వ్యతిరేకా చట్టాలు తెచ్చి, తిరగబడ్డ రైతులను కాల్చి చంపించింది అని, నిత్యావసర వస్తువుల ధరల తో పాటు వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సమన్యుల నడ్డి విరించిందన్నారు. దేశ సంపద మొత్తని అధని, అంబానీ లకు అమ్ముతూ, దేశాన్ని అధోగతి చేస్తుంది అని విమర్శించారు. చేసిన అభివృద్ధి లేక చెప్పు కొవానటానికి ఏమి లేక గుళ్ళో ఉండాల్సిన దేవుళ్ళను వీధిలోకి తెచ్చి గుండెల్లో అన్న భక్తినీ రాజకీయాలు వాడుకుంటూ, దేవుళ్ళలు అడ్డు పొట్టుకొని బిచ్చ మొత్తుకునట్టు రాముని పేరూ చెప్పి ఓట్లు అడుక్కుంటున్నారాని విమర్శించారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని, రిజర్వేషన్లు తీసేస్తం అని బహిరంగానే చెప్పుకుంటున్నారని, దేశంలో ప్రజాస్వామ్యం ఖుని అయ్యి, స్వేచ్ఛ సమానత్వం లేక అడుగే దిక్కు లేకుండా పోయి దేశాన్ని మొత్తం నాశనం చేసి దేశాన్ని కూడా ప్రవేట్ వ్యక్తులకు అమ్మేస్తుంది అని అన్నారు. ఇప్పటి అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు మెల్కోవాలిసిన అవసరం ఉందని తెలిపారు. బీజేపి గద్దె దించాలి అంటే కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థీ సంఘ నాయకులు, కాంగ్రెస్ గ్రామశాఖల అద్యక్షులు,నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం సిరిసేడు లో విస్తృత ప్రచారం

జమ్మికుంట, మే7( ప్రజా జ్యోతి): లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశానుసారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో బూత్ నెంబర్ 228 ఇంచార్జి కురిమిండ్ల చిరంజీవి, 229 ఇంచార్జ్ రెడ్డి సారంగం ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తు కు ఓటు వేయాలని గడప గడపకు ప్రచారం చేయడం చేస్తూ కాంగ్రెస్ హామీలు తెలియపరిచారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నెరేళ్ల కుమార స్వామి,మరిగిద్ద మోగిలి,మండల



జయమూర్తి,రఫీ,నెరేళ్ల సచిన్,పుట్ట రాజు,మర్రి సాయి, పుట్ట చిన్న కుమారస్వామి,మురహరి రాజు తదితరులు పాల్గొన్నారు...

# సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల, మే 7, (ప్రజాజ్యోతి): సి–విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి – విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి–విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి – విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి–విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి–విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.



## ఎన్నికల తర్వాత అభివృద్ధి పై దృష్టి సారిస్తాం

**కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, మే 7 (ప్రజా జ్యోతి) పార్లమెంటు ఎన్నికల తర్వాత రామగుండం నియోజకవర్గ అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో మార్నింగ్ వాకర్స్ ను కలిశారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమల్లోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ ప్రాంత అభివృద్ధి కొరకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, ఈ నెల 13 న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తు కు ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గత పాలకులు కమిషనలకోసం ఇతర ప్రాంతాలకు సింగరేణి నిధులను తరలించాలని ఆరోపించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మన ప్రాంతం లో వెచ్చించి అభివృద్ధి పూర్తిస్థాయి లో చేస్తామని చెప్పారు.కుర్చీ వేసుకొని కూర్చుంటామని హామీ ఇచ్చిన మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఈ ప్రాంతాన్ని బొందల గడ్డ గా మార్చారని విమర్శించారు.రూ.36 కోట్లతో లక్ష్మి నగర్ అభివృద్ధి,రూ.15 కోట్లతో స్టేడియం అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాజేంద్ర రావుకు మద్దతుగా ప్రచారంలో ఎమ్మెల్యే సత్యం



మల్యాల, మే 7 (ప్రజా జ్యోతి): మల్యాల మండలంలోని ముత్యంపేట,తాటి పెల్లి, లంబడి పెల్లి,మానాల గ్రామాలలో మంగళవారం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు కు మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని,రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావును అధిక మెజార్టీతో గెలిపించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.ప్రజలు ప్రలోభాలకు లోను కాకుండా ప్రజా పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ రెడ్డి,నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,వంశీధర్,తిరుపతి, వినయ్,అనిల్,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణాలో డబల్ ఇంజన్ సర్కారు

**-గరీబ్ కళ్యాణ్ యోజన మోదీతోనే సాధ్యం..**
**-నాలుగువందల సీట్లతో బిజెపి గెలుపు..**
**-పెద్దపల్లిలో గోమాసే గెలుపు ఖాయం..**
**-కాంగ్రెస్, బిఆర్ఎస్ పై నిప్పులు చెరిగిన..**
**-రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ..**
**-గాలిదుమారంలోనూ కొనసాగిన సభ..**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 07: నాలుగువందల స్థానాలతో మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాంగ్రెస్ పార్టీకి మరో ఘోర ఓటమి తప్పదని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ పునరుద్ఘాటించారు. మంథనిలో జనసభ పేరున బిజెపి మంగళావారం బహిరంగ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన భజన్ లాల్ శర్మ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజల మధ్య కులం, మతం పేరుతో రెండు పార్టీలు చిచ్చులు పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజస్థానులో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి డబల్ ఇంజన్ సర్కారును ఏర్పాటు చేసినట్టె తెలంగాణాలో సైతం అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**గ్రామాల అభివృద్ధి మోదీతోనే..**

దేశంలోని గ్రామాల అభివృద్ధి భారత ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని భజన్ లాల్ శర్మ పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడిగా సాహసోపేతమైన నిర్ణయాలతో భారత్ ను విశ్వగురుగా చేసే బృహత్తర కార్యక్రమాలను అమలు పరుస్తున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతికి వచ్చే ప్రతీ పైసా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పంపిస్తున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించారు. గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా దేశంలోని నిరుపేదలకు ఉపాధి లభిస్తోందని స్పష్టం చేశారు.

**గోమాసేను గెలిపించండి..**

చాలా యేళ్ళపాటు పెద్దపల్లి పార్లమెంటులో ఒకే కుటుంబం పాలిస్తోందని, ఇక్కడి ప్రజల ఓట్లతో గెలిచిన వారు ప్రజలకు ఓరగబెట్టినదేమీ లేదని విమర్శించారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలో ఎంపిగా గోమాసే శ్రీనివాసును భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**కోల్ కారిడార్ ఏర్పాటుకు కృషి..**
**బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్**

తనను ఎంపిగా గెలిపిస్తే గోదావరి పరివాహక ప్రాంతం వెంబడి ఉన్న బొగ్గు గనులను అనుసందానం చేసి కోల్ కారిడారు ఏర్పాటుకు కృషి చేస్తానని గోమాసే శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుతో పాటు మరిన్ని పరిశ్రమలను పెద్దపల్లి నియోజకవర్గానికి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తానని ధీమ వ్యక్తం చేశారు. దళితుల సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలను నెలకొల్పిన వివేక్ వెంకటస్వామి ఇక్కడి ప్రజల ఓట్లు అడిగే హక్కు లేదని, ఈ ఎన్నికల్లో వంశీని చిత్తుగా ఓడిస్తానన్నారు. చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మంతిని నియోజకవర్గం లోని కాటారం మాదాపూర్ మాముత్తారం మల్హార్ మండలాలకు సాగునీరు అందిస్తానని చెప్పి 2009లో చెప్పిన శ్రీధర్ బాబు ఇంతవరకు ఎందుకు నీరు అందించలేదని, మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా ఉన్న శ్రీధర్ బాబు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదని, మహిళలకు నెలకి 2500 మహాలక్ష్మి పథకం ఎందుకు అందించలేకపోయారని, మంథని కి రింగ్ రోడ్డు ఎందుకు నిర్మించలేకపోయారని, మంథని నియోజక వర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని, మీరు చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని, కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత వాగ్దానాలకు నిలియమన్నారు. ఈ ప్రాంత బిడ్డగా తనను ఆశీర్వదిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయించి చూపిస్తానని ఆయన అన్నారు.

**గాలిదుమారంలోనూ కొనసాగిన సభ..**

మంథని జనసభకు బిజెపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. సభాస్థలం మొత్తం జనంతో నిండిపోవడంతో చాలామంది చెట్ల నీడలో తలదాచుకున్నారు. అయితే అదే సమయంలో ఒక్కసారిగా గాలి దుమారం చెలరేగడం టెంట్లు, శామియానాలు గాలికి చెల్లాచెదురుగా పడిపోయాయి. ఒకానొక సందర్భంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ప్రయాణించిన హెలిక్యాప్టర్ ల్యాండింగ్ కావడము కూడ అనుమానస్పదంగా ఉన్న తరుణంలో దుమారం శాంతిచింది. అటువెంటనే సభా స్థలకి చేరుకున్న భజన్ లాల్ వెంటనే తన ప్రసంగాన్ని కొనసాగించి తొందరగానే పూర్తి చేశారు. అంత విపత్కర పరిస్తితుల్లో సైతం సభను కొనసాగించడం పట్ల ముఖ్యమంత్రికి అభినందలు వెళ్ళువెత్తాయి. బిజెపి అంటే ఇదేనంటు వారి దైర్యానికి ఇది నిదర్శనమని జనాలు అభిప్రాయపడ్డారు. ఈ బహిరంగ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ కుమార్, తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ సెల్వం, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ నరేందర్ రెడ్డి, సహ ప్రభారీ రమేష్, కోఆర్డినేటర్ సుహాసిని, పార్లమెంట్ కన్వీనర్ వేంకటేష్, కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముకుల సురేష్ రెడ్డి, కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, కందుల సంధ్యరాణి, కన్వీనర్ మల్కామోహన్ రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, సెన్సార్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రధాని మోదీ పర్యటన



**--సభా స్థలం వద్ద భారీ ఏర్పాట్లు**
**--1400 మంది పోలీసులతో బందోబస్తు**



వేములవాడ, మే 7, (ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం వేములవాడలో పర్యటించనున్నారు. ముందుగా మోడీ రాజన్నను దర్శించుకొని, శ్రీ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో గత మూడు రోజులుగా పోలిస్ బలగాలు వేములవాడలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. 1400 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. కాగా మంగళవారం పోలీసులు బందోబస్తులో భాగంగా ట్రయల్స్ నిర్వహించారు. ప్రధాన వీధుల్లో కాన్వాయి రిహార్సల్స్ చేపట్టారు. దక్షిణ ప్రముఖ శైవక్షేత్రంగా పేరుగాంచిన రాజన్న ఆలయానికి తొలిసారి దేశ ప్రధానమంత్రి రావడంతో భక్తుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. 2015లో అప్పటి సీఎం కేసీఆర్ ఆలయ అభివృద్ధికి ప్రతి యేడాది బడ్జెట్లో రూ100 కోట్లు కేటాయిస్తామని ప్రకటించారు కానీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ప్రధాని పర్యటనతో ఆలయ అభివృద్ధికోసం హామీ వస్తుందని భాజపా నాయకులుస్థానికులు ఆశిస్తున్నారు. కాగా కురిసిన ఈదురు గాలుల వర్షంతో సభాస్థలంవేదిక ఏర్పాట్లు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్లు కూలిపోయాయి. భారీగా వర్షం నీరు నిలిచింది. దీంతో ప్రధాని ఆలయంలో పర్యటనపై పలు ఉహాగానాలు మొదలయ్యాయి.

## పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక సదుపాయాలపై పరిశీలించిన అధికారులు

మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి) :మెట్ పల్లి పట్టణంలో మంగళవారం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పోలింగ్ స్టేషన్లో వద్ద మౌలిక సదుపాయాల కోసం మున్సిపల్ కమిషనర్ టి మోహన్, ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ఉన్నతాధికారులు పాల్గొన్నారు .





## టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి**
**ఐదు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత**
**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శ**

కల్వశ్రీరాంపూర్,(ప్రజా జ్యోతి), మే 07: టిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పెద్దపల్లి మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి మల్యాల గ్రామాల్లో గల ఉపాధి హామీ కూలీలతో పెద్దపల్లి పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నిదానపురం దేవయ్య వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొట్టే సుజాత రవి ఎంపీటీసీలు మాదాసి సువర్ణ రామచంద్రం నిర్మల మల్లారెడ్డి నాయకులు సారంగపాణి వెన్నెల సదానందం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీలో చేరిన నల్ల విట్టల్

మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి ) : సత్తెక్కపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నల్ల విట్టల్ మంగళవారం మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జువ్వాడి నర్సింగరావు సమక్షంలో నల్ల విట్టల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి ,మెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,సత్తక్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమండ్ల లక్ష్మి , నరసయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి

**మోదీ సభను దిగ్విజయవంతం చేద్దాం**

**ఎండ, వానకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి**

**బండి సంజయ్ కుమార్**

**ఎములాడ జన సభ ఏర్పాట్లను పరిశీలించిన సంజయ్**



వేములవాడ, మే 7, (ప్రజాజ్యోతి): వేములవాడలో నేడు ఉదయం జరిగే 'ఎములాడ జన సభ'ను దిగ్విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలు ఎండ వేడిమిని, వానలను తట్టుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడకు రావాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు నరేంద్రమోదీ విచ్చేస్తున్నందున, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి మోదీ సభను కనీవినీ ఎరగని రీతిలో దిగ్విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం సాయంత్రం వేములవాడ విచ్చేసిన బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణతో స్థానిక నేతలతో కలిసి బాలానగర్ లోని బహిరంగ సభాస్థలిని పరిశీలించారు. సాయంత్రం కురిసిన వర్షంవల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించి అన్ని ఏర్పాట్లు చేసేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని, ఉదయం 8 గంటలకు ఎములాడ రాజన్న ఆలయాన్ని మోదీ సందర్శిస్తారన్నారు. అనంతరం నేరుగా బహిరంగ సభకు వస్తారని ఎండ, వానలకు ఇబ్బంది లేకుండా ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం"అని తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు మోదీ దక్షిణ కాశీగా పేరొందిన ఎములాడకు వస్తున్నందున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ గెలుపునకు విస్తృత ప్రచారం

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 7: పెద్దపల్లి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం భాగంగా సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, జాతీయ విశిష్ట సేవా రత్న అవార్డు గ్రహీత దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అధ్యక్షులు గోషిక లింగయ్య, కాంగ్రెస్ నాయకులు రమేష్, రాజేష్, అరుణ్ లు మంగళవారం నాడు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలం కేంద్రంలోని పెంచికల్ పేట ముల్కలపల్లి లింగాల నాగారం శాలపల్లి ప్రజలకు అవగాహన కలిపిస్తూ 5 న్యాయాలు,25 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ మ్యాన్ ఫెస్ట్ లోని పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు

# రోడ్డు వేయని కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కులేదు

**-జూలపల్లి-పెద్దపల్లి డబుల్ రోడ్డుపై నిలదీస్తాం..**

**-బిజెపి సీనియర్ నేత అమరగాని..**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే07: : జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గడిచిన పదేళ్ళుగా ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ ప్రజాప్రతినిధుల్లో చలనం లేదని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేని ఓడించి కాంగ్రెస్ ఎమ్మెల్యేని గెలిపించినప్పటికీ పరిస్థితిలో మార్పురాలేదని అన్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా డబుల్ రోడ్డు నిర్మాణం పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన తారురోడ్డు పూర్తిగా చెడిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డబుల్ రోడ్డు నిర్మాణం చేపడితే సమస్యలు తీరుతాయని, ఇదే విషయాన్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం మాత్రం శూన్యమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం



కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ధ్వజమెత్తారు. రోడ్డు నిర్మాణం చేయకుండా మళ్లీ ప్రజలను ఎలా ఓట్లడుగుతారని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఓట్లు అడిగేందుకు సిగ్గుండాలని, ఓట్లడిగే హక్కు కాంగ్రెస్ ఎమ్మెల్యేకు, నాయకులకు లేదని, రోడ్డు పనులు ప్రారంభం చేసిన తర్వాతనే మండలంలో అడుగు పెట్టాలని అల్టిమేటం ఇచ్చారు. ఎన్నికల అనంతరం రోడ్డుకోసం బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రదీప్ హెచ్చరించారు.

## కోరుట్ల నియోజకవర్గంలో కారు దిగిన యువనేత



కోరుట్ల టౌన్, మే 7 ( ప్రజా జ్యోతి ) కోరుట్ల నియోజకవర్గంలోని టిఆర్ఎస్ కీలక నేత పుప్పాల నాగరాజ్ బారాసాను వీడారు అలాగే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు ఈ సందర్భంగా పుప్పాల నాగరాజు మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా నా సేవలను అందించాను కానీ తగిన గుర్తింపు ఇవ్వకపోవడం వలన నేను ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అలాగే తాజా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినాను కానీ నాకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం వలన బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మరియు యూత్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నానని అన్నారు



## అకాల వర్షం తడిసిన ధాన్యం

మల్యాల, మే 7 (ప్రజా జ్యోతి): మల్యాల మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి చేతికొచ్చిన పంట తూకానికి సిద్ధంగా కొనుగోలు కేంద్రాల్లో వేచి చూస్తున్న సమయంలో అకాల వర్షం ధాన్యం తడిసిపోవడంతో కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.సెంటర్ నిర్వాహకులు త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులకు కోరుతున్నారు.



## టీ జీవన్ రెడ్డికి మద్దతుగా ముమ్మరంగా షాకీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

మెట్ పల్లి ప్రతినిధి మే 07 ( ప్రజా జ్యోతి ) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షాకీర్ ఆధ్వర్యంలో పలువాడుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు మంగళవారం పట్టణంలోని ఐపి వార్డు, కోర్టు ప్రాంతం, అయ్యప్ప టెంపుల్ ప్రాంతంతో పాటు రబ్బానీపుర, ప్రాంతంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ టీ. జీవన్ రెడ్డికి పలు వాడల ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సుస్థిరంగా ప్రభుత్వ పాలన చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు.



వార్డులు, నియోజకవర్గాలు బాగుండాలంటే అసలైన నాయకున్ని ఎన్నుకుంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు , టి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తులసీరామ్, శమ, విజయ, నరసమ్మ లతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి వల్లనే తెలంగాణ సస్యశ్యామలం సాధ్యం

**కరీంనగర్లో కమల వికాసాన్ని అడ్డుకునేది ఎవరు?**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : తెలంగాణలో అధికారం చలాయిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని... ఆ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఇతర ఏ హామీ కూడా నెరవేర్చడం లేదని అందువల్ల ఈ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ త్వరలో ప్రారంభమయ్యే ఘడియలు సమీపిస్తున్నాయని.... జూన్ మూడవ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఇక రేవంత్ సర్కార్ రోజులు లెక్కపెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని గో రక్షణ సమితి తెలంగాణ ఫౌండేషన్ చైర్మన్... ప్రముఖ రాజకీయ విశ్లేషకులు... హిందూ సమాజ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి కాశెట్టి కుమార్ పై విధంగా వ్యాఖ్యానించారు. మంగళవారం హుజురాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కాశెట్టి కుమార్ మాట్లాడుతూ కరీంనగర్లో ఆరు నూరైనా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి... ఆ పార్టీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు అయినటువంటి బండి సంజయ్ రెండవ పర్యాయం పార్లమెంటుకు ఎన్నికవ్వడం ఖాయం అయిపోయిందని చెప్పారు. కాకపోతే మెజారిటీ ఎంత వస్తుందని విషయంలో ఎవరి లెక్కలు వారికి ఉన్నాయని తెలిపారు తన అంచనా ప్రకారం సుమారుగా రెండున్నర లక్షల నుండి మూడు లక్షల మెజారిటీతో బండి సంజయ్ విజయ కేతనాన్ని ఎగురవేయబోతున్నట్లు కుమార్ జోస్యం చెప్పారు. గత రెండు నెలల నుండి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 75% గ్రామాలలో తాను...తన అనుచరులు స్వయంగా పర్యటించి ఎన్నికల సర్వే చేసినట్లు ఆయన వివరించారు. ఈ పార్లమెంట్ పరిధిలో గల ఏడు అసెంబ్లీ స్థానాలలో దాదాపుగా 18 లక్షల ఓట్లు ఉండగా....12 లక్షల ఓట్ల వరకు పోలయ్యే అవకాశం ఉండగా అందులో దాదాపు 8 లక్షల ఓట్ల వరకు బండి సంజయ్ పొందే అవకాశం ఉన్నట్లు తాము అంచనా వేస్తున్నామని తెలిపారు.



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చొప్పదండి... వేములవాడ... సిరిసిల్ల... కరీంనగర్... హుస్నాబాద్... హుజురాబాద్... మానకొండూర్ తదితర 7 నియోజకవర్గాలు ఉండగా... ఈ ఏడింటిలో కనీసం ఐదు అసెంబ్లీ స్థానాలలో బండి సంజయ్ కి మంచి మెజారిటీ వచ్చే అవకాశం ఉందని తాము జరిపిన సర్వేలో వెల్లడైనట్లు కాశెట్టి కుమార్ వెల్లడించారు. ఇకపోతే తెలంగాణ వ్యాప్తంగా తాము జరిపిన సర్వేలో ఇప్పటివరకు పది స్థానాలలో బిజెపి విజయకేతనం ఎగురవేయబోతున్నదని... పరిస్థితి రోజురోజుకు బిజెపికి అనుకూలంగా తయారవుతున్న పరిస్థితుల దృష్ట్యా చూసినట్లయితే ఆ పార్టీకి 12 స్థానాల వరకు వచ్చే అవకాశం కూడా ఉన్నట్లు స్పష్టమవుతుందని చెప్పారు. ఇదే నిజమైతే రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతో కాలం అధికారంలో ఉండటం అసాధ్యమన్నారు. దీనికి కారణం బిజెపికి మెజారిటీ పార్లమెంటు స్థానాలలో విజయ అవకాశాలు లభించినట్లయితే పరోక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టో భగవద్గీత లాంటిదని ఊరూరా చాటారని...ముఖ్యమంత్రి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయక నేడు గుళ్ళు గోపురాల మీద ప్రమాణాలు చేస్తుండడం సిగ్గుచేటుగా ఉందని ఆయన దుయ్యబట్టారు.

**కేంద్రంలో బిజెపికి 400 సీట్లు రావడం ఖాయం**

భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికలలో ప్రపంచం విస్తుపోయేలా... అందరి అంచనాలను తలకిందులు చేస్తూ రికార్డు స్థాయిలో దేశవ్యాప్తంగా 400 స్థానాలను కైవసం చేసుకునే అవకాశం మెండుగా ఉందని... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి దేశపగ్గాలు చేబట్టబోతున్నారని కాశెట్టి కుమార్ వెల్లడించారు. భారతదేశ ఎన్నికల గురించి యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నదని... దాదాపు ప్రతి దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్న విషయాన్ని కుమార్ గుర్తు చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న దశాబ్దంలో భారత్ సూపర్ పవర్ గా తయారవుతుందని అలాగే ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా రూపాంతరం చెందే అవకాశం ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా కరీంనగర్లో బండి సంజయ్ భారీ మెజారిటీతో విజయం సాధించినట్లయితే కేంద్రంలో ఆయనకు మంచి మంత్రిత్వ శాఖను ప్రధాని నరేంద్ర మోడీ కట్టబెట్టే అవకాశం మెండుగా ఉందని... తద్వారా తెలంగాణ ప్రాంతమే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా విశేషంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మేధావులు యువకులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల వారు భారతీయ జనతా పార్టీకి అండగా నిలిచి మంచి మెజారిటీతో బండి సంజయ్ ని రేపటి ఎన్నికలలో గెలిపించి తీరాలని కాశెట్టి కుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.